## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 02 సంచిక : 362 మంగళవారం, మార్చి 25, 2024 RNI NO: APTEL16151 పేజీలు : 8 వెల : 2





## ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో బీఆర్ఎస్ లీడర్లకు నోటీసులు?

హైదరాబాద్: ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ డీఎస్పీ ప్రణీత్‌రావు కస్టడీ ద్వారా కీలక విషయాల్ని రాబట్టడంలో దర్యాప్తు బృందం దూకుడుగా వ్యవహరించింది. ఏడు రోజుల విచారణలో ఆయన నుంచి ప్రధాన పాత్రధారులెవరనేది దాదాపుగా నిర్ధారించుకున్న అధికారులు.. ఇప్పుడు రాజకీయ నేతలపై ఫోకస్ చేసినట్లు సమాచారం. విచారణ సమయంలో ప్రణీత్‌రావు పోలీస్ అధికారులతో పాటు పలువురు నేతల పేర్లు చెప్పినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో ఆ నేతలకు నోటీసులు ఇచ్చి పశ్నించాలని అధికారులు భావిస్తున్నారు. బీఆర్ఎస్‌లో కీలకంగా వ్యవహరిస్తున్న ఇద్దరు నేతలకు నేడో, రేపో నోటీసులు జారీ చేయనున్నట్లు సమాచారం. తద్వారా ప్రణీత్ చెప్పిన విషయాలకు సంబంధించి వాళ్ల నుంచి సమాచారాన్ని సేకరించాలని.. వాళ్లిచ్చే సమాధానంతో తదుపరి చర్యలు తీసుకోవాలని అధికారులు భావిస్తున్నారు. ఇదిలా ఉంటే.. ప్రణీత్‌రావు నడిపించిన ట్యాపింగ్ రాకెట్‌తో తమకు ఎలాంటి సంబంధం లేదంటూ ఇప్పటికే బీఆర్ఎస్ కీలక నేతలు కొందరు బహిరంగంగా మీడియా ముందుకు వచ్చారు. ఇక.. ఇప్పటికే ఈ వ్యవహారంలో గత ప్రభుత్వంతో అంటకాగిన మాజీ పోలీస్ బాస్‌లు పరారీలో ఉండగా.. ఇద్దరు అదనపు ఎస్పీలు భుజంగ్‌రావు, తిరుపతన్నలను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించిన సంగతి తెలిసిందే.

## 'రుణమాఫీ ప్రకటించకపోతే.. సచివాలయాన్ని ముట్టడిస్తాం: హరీష్‌రావు

హైదరాబాద్ : రాష్ట్రంలో రైతులను ఆదుకొని వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు మాజీ మంత్రి హరీష్ రావు. పంట రుణాలు తీసుకున్న రైతులకు బ్యాంకర్ల నుంచి వేధింపులు అధికమయ్యాయని, రుణమాఫీపై కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం పట్టించుకోకపోతే లక్షలాది రైతులతో సెక్రటేరియట్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. సాగునీరు లేక రైతులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని అన్నారు. పంటలు ఎండిపోతుంటే రైతన్నలు కన్నీటి పర్యంతమవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పార్టీ గత పదేళ్లలో ఎప్పుడూ ఇలాంటి పరిస్థితి ఎదురుకాలేదని రైతులే చెబుతున్నారని పేర్కొన్నారు. రైతులు కష్టాల్లో ఉంటే బ్యాంకుల వాళ్లు అప్పులు చెల్లించాలని రైతులను ఇబ్బంది పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు నోటీసులు జారీ చేస్తున్నారు. బకాయిలు కట్టకపోతే ఆస్తులు జప్తు చేస్తామని బెదిరిస్తున్నారని, రజాకార్లను తలపించేలా వాళ్లు ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు. పరిస్థితి ఇంత దారుణంగా ఉంటే ముఖ్యమంత్రికి మాత్రం ఈ విషయం పట్టడం లేదని ఇతర పార్టీల నుంచి చేరికలపై తప్ప రైతుల గురించి ఆయనకు ఆలోచన లేదని దుయ్యబట్టారు. ప్రమాణస్వీకారం చేసిన తర్వాత తొలి సంతకం రుణమాఫీపైనే పెడతానని చెప్పిన సీఎం రేవంత్‌రెడ్డి.. అధికారంలోకి వచ్చి 100 పూర్తయినా దీనిపై నిర్ణయం తీసుకోలేదని విమర్శించారు. రైతులకు ఇచ్చిన 4 హామీలు ఇప్పటి వరకు అమలు చేయలేదని ఆరోపించారు. రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం నట్టేట ముంచిందని ధ్వజమెత్తారు హరీష్ రావు. కౌలు రైతులకు ఎకరానికి రూ. 15 వేలు, వ్యవసాయ కూలీలకు రూ. 12 వేలు, వరి పంటకు క్వింలాటల్‌కు రూ. 500 బోనస్ ఇస్తామమని చెప్పి అమలు చేయలేదని విమర్శించారు. రైతు రుణాలు తెచ్చుకోండి అధికారంలోకి రాగానే మాఫీ చేస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి ఎందుకు మాఫీ చేయలేదని ప్రశ్నించారు. ఇచ్చిన మాట ప్రకారం రైతు రుణమాఫీ ప్రకటించాలని, లేదంటే రైతులు పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి కర్రుకాల్చి వాత పెట్టడం ఖాయమన్నారు. 'నిన్నటి వరంగల్ పర్యటన లో రైతుల కన్నీళ్ళు కష్టాలు కనిపించాయి. అక్కడ కొంత మంది ఎన్ని బోర్లు వేసినా నీళ్ళు రావటం లేదని, లక్షలు పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో ఇలాంటి




పరిస్థితులు లేవు. ఇప్పుడు కనీసం మా తాండాల్లో తాగు నీరు కూడా రావటం లేదని ఆవేదన చెప్తున్నారు. రాష్ట్రంలో ఇలాంటి పరిస్థితులు ఉంటే ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదు. ఓ సమీక్ష లేదు, పరామర్శ లేదు. అటెన్షన్ డైవర్షన్ చేస్తూ రాజకీయాలు చేస్తోంది ప్రభుత్వం. చేరికల మీద దృష్టి పెట్టిన ప్రభుత్వం ఒక్క రైతును కూడా పరామర్శించలేదు. పంటలు ఎండిపోయి, రైతుబంధు రాక, వడగళ్ల వానతో పంటలు నష్టపోతుంటే అప్పులు కట్టాలని బ్యాంకులు రైతులను వేధిస్తున్నారు. కేసులు పెడతామని బెదిరిస్తున్నారు. రైతులకు విజ్ఞప్తి చేస్తున్నాం. అప్పులు కట్టొద్దు.. రైతులకు బీఆర్ఎస్ అండగా ఉంటుంది. అధికారులు వేధిస్తే.. మా దృష్టికి తీసుకొస్తే మీకు అండంగా ఉంటాం. రుణమాఫీ కోసం కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ పార్టీ పోరాడుతోంది. రేపటి నుంచి బీఆర్ఎస్ నేతలు, శ్రేణులు రైతుల పంట పొలాలకు వెళ్లి పంట నష్టం, రైతుల కష్టాలు రిపోర్ట్ తయారు చేసి పార్టీ కార్యాలయానికి పంపండి. రైతుల గోస ప్రభుత్వానికి తెలియజేయాలి' అని పేర్కొన్నారు.



## రాహుల్‌గాంధీ ఈ జన్మలో ప్రధాని కాడు

### రాష్ట్ర పదాధికారుల భేటీలో కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి

హైదరాబాద్: 'తెలంగాణలో 17 ఎంపీ సీట్లలో కాంగ్రెస్ గెలిచి రాహుల గాంధీ ప్రధాని అయితేనే ఆరు గ్యారంటీలు అమలు అవుతాయని సీఎం రేవంత్‌రెడ్డి చెబుతున్నాడు. కానీ ఈ జన్మలో రాహుల్‌గాంధీ ప్రధాని కాడు'..అని కేంద్రమంత్రి, బీజేపీ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అన్నారు. ఆదివారం జరిగిన బీజేపీ రాష్ట్ర పదాధికారుల సమావేశంలో కిషన్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుడు ప్రచారం చేసినా, డబ్బులు ఖర్చు పెట్టినా, డబుల్ డిజిట్ సీట్లు బీజేపీకే వస్తాయన్నారు. రేవంత్‌రెడ్డి కొత్తగా సీఎం అ య్యారని విమర్శించకుండా విడిచిపెట్టాల్సిన అవసరం పార్టీ, నేతలకు లేదని చెప్పారు. మహిళలు స్వచ్ఛందంగా బీజేపీ కార్యక్రమాలకు వస్తున్నారు..మోదీ ప్రధాని కావాలని అంటున్నారన్నారు. 'కేంద్ర పథకాలతో ప్రజల్లోకి వెళ్లాలి. తెలంగాణలో బీజేపీ సానుకూల వాతావరణం ఉంది.అద్భుతమైన ఫలితాలు సాధిస్తాం. ఇంటింటికి వెళ్లి ఓటరును కలవాలి' అని కిషన్‌రెడ్డి పిలుపు నిచ్చారు. మన్మోహన్‌సింగ్ పదేళ్ల పాలనతో మోదీ పాలనను సరిపోల్చి కాంగ్రెస్ చరిత్రనే అవినీతి అని ప్రజలకు వివరించాలని సూచించారు.

## ఆర్టీసీ ఉద్యోగులకు డీఏ 43.2%

### వేతన సవరణ ప్రక్రియలో భాగంగా ఖరారు.. హెచ్ఆర్ఏ కోతతో నిరాశలో ఉన్న ఉద్యోగులకు ఊరట

హైదరాబాద్: వేతన సవరణలో భాగంగా ఆర్టీసీ ఉద్యోగులకు 43.2 శాతం కరువు భత్యం(డీఏ) ఖరారైంది. వేతన సవరణ అనంతరం ఉండే మూలవేతనంపై అంతమేర కరువు భత్యాన్ని లెక్కించి జీతంలో భాగంగా చెల్లించనున్నారు. ప్రభుత్వం సవరించిన ఇంటిఅద్దె భత్యం (హెచ్ఆర్ఏ) తాజా వేతన సవరణతో ఆర్టీసీ ఉద్యోగులకు కూడా వర్తించనున్న విషయం తెలిసిందే. హెచ్ఆర్ఏ భారీగా తగ్గిపోవటంతో ఉద్యోగుల వేతనంపై పెద్ద ప్రభావమే చూపనుంది. హెచ్ఆర్ఏలో కోత వల్ల, కొత్త జీతం ఆశించిన స్థాయిలో పెరగలేదని ఉద్యోగులు కొంత ఆందోళనతో ఉన్నారు. కానీ, ఇప్పుడు మెరుగైన కరువు భత్యం అందనుండటంతో.. ఆ వెలితి కొంత తీరినట్టేనని వారు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఆర్టీసీ ఉద్యోగుల డీఏ 82.6 శాతం ఉంది. ఇప్పుడు 2017 ఏప్రిల్ నాటి వేతన సవరణను అమలులోకి తెస్తున్నందున, అప్పటికి ఉన్న 31.1 శాతం డీఏ ఉద్యోగుల మూల వేతనంలో కలిసి పోతుంది. అది పోయిన తర్వాత 51.5 శాతం డీఏ ఉంటుంది. దాన్ని ఉన్నది ఉన్నట్టుగా మూలవేతనంపై లెక్కించరని తెలుస్తోంది. వేతన సవరణ పద్ధతిలో భాగంగా దాన్ని న్యూట్రలైజ్ చేసి కొత్త డీఏను ఖరారు చేస్తారు. ఆ లెక్క ప్రకారం.. తాజా డీఏ 43.2 శాతంగా తేలింది. ప్రభుత్వ ఉద్యోగులకు ఇప్పటికీ నాలుగు విడతల డీఏ బకాయిలు పేరుకుపోయి ఉన్నాయి. కానీ ఆర్టీసీ ఉద్యోగులకు మాత్రం అన్ని విడతల డీఏలు చెల్లించటం విశేషం. 2024 జనవరి విడతకు సంబంధించి 3.9 శాతాన్ని తాజా వేతన సవరణలో భాగంగా చెల్లించనుండటం విశేషం. గతంలో ఆర్టీసీ ఉద్యోగులకు ఏకంగా ఏడు విడతల డీఏ బకాయిలు పేరుకుపోయి ఉండేవి. అయితే కార్మిక సంఘాల ఒత్తిడి, ఆర్టీసీ ఎండీ సజ్జనార్ కృషి ఫలితంగా తక్కువ సమయంలోనే ప్రభుత్వం డీఏ బకాయిలను చెల్లించింది. కొన్ని విడతలు మిగిలి




ఉండగా, గత ఎన్నికల సమయంలో ప్రభుత్వం వాటిని కూడా ప్రకటించింది. దీంతో మొత్తం బకాయిలు క్లియర్ అయి ఇప్పుడు ఆర్టీసీ ఉద్యోగులకు తాజా విడత కరువు భత్యం కూడా అందబోతోంది.

## ఇడుపులపాయ నుంచి వైఎస్సార్‌సీపీ ఎన్నికల ప్రచార భేరి

తాడేపల్లి: పేదింటి భవిష్యత్తును మరింత గొప్పగా మార్చేందుకు.. మరోసారి చారిత్రక విజయాన్ని సొంతం చేసుకుని అధికారంలోకి రావడమే లక్ష్యంగా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ నెల 27న వైఎస్సార్ జిల్లా ఇడుపులపాయ నుంచి ప్రచార భేరి మోగించనున్నారు. మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి ఘాట్ వద్ద నివాళులు అర్పించి.. ఎన్నికల సంగ్రామానికి 'మేమంతా సిద్ధం' పేరుతో బస్సు యాత్రకు శ్రీకారం చుట్టనున్నారు. ఇడుపులపాయ నుంచి ఇచ్ఛాపురం వరకు దాదాపు 21 రోజులపాటు బస్సు యాత్ర కొనసాగనుంది. ఇక, పార్టీ శ్రేణులను ఎన్నికలకు సన్నద్ధం చేయడానికి సిద్ధం సభలు నిర్వహించిన నాలుగు జిల్లాలు (విశాఖపట్నం, ఏలూరు, అనంతపురం, బాపట్ల) మినహా మిగతా జిల్లాల్లో బస్సు యాత్ర జరగనుంది. ప్రతి రోజూ ఒక పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో బస్సు యాత్ర కొనసాగనుంది. ఈ యాత్రలో ఉదయం పూట వివిధ వర్గాలు, రంగాల ప్రజలతో సీఎం జగన్ సమావేశమవుతారు. ప్రభుత్వ పనితీరును మరింతగా మెరుగు పర్చుకోవడానికి సలహాలు, సూచనలు స్వీకరిస్తారు. కొందరు పార్టీ కార్యకర్తలను, అభిమానులను కూడా కలుస్తారు. సాయంత్రం పార్లమెంట్ నియోజకవర్గంలో బహిరంగ సభ ఉంటుంది.





## హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో హోలీ సంబరాలు

జన సముద్రం న్యూస్ హుజురాబాద్ మార్చి 25:

హుజురాబాద్ పట్టణ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు యేముల పుష్పలత ఆధ్వర్యంలో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఆవరణంలో హెూలీ సంబరాలు.. జరుపుకున్నారు. కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వోడితల ప్రణవ్ నాయకత్వంలో సకల సుఖ శాంతి సౌభాగ్య విజయాలు కలగాలని ప్రతి ఇంట్లో హెూలీ సంబరాలు తీసుకొని రావాలని సుఖ సంతోషాలతో జీవించాలని హెూలీ సంబరాల నిర్వహిస్తున్నట్లు పట్టణ అధ్యక్షురాలు యేముల పుష్పలత తెలిపారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు సొల్లు బాబు సునీత కడారి తిరుమల.లక్ష్మి .మల్లేశ్వరి . సుమతి. స్వర్ణలత. నర్సింగ్ .సాయి. యువజన కాంగ్రెస్ నాయకులు వంశీ. రోహన్.తో పాటు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



## హోలీ పండుగలో చిన్ననాటి స్నేహితులు

జన సముద్రం న్యూస్ హుజురాబాద్ మార్చి 25: హుజరాబాద్ లో హెూలీ పండుగ సందర్భంగా చిన్ననాటి స్నేహితులందరూ కలిసి. హెూలీ పండుగను.రంగులు పూసుకుని సంతోషంగా సంబరాలు జరుపుకున్నారు. రోజు వారి పనిలో నిమగ్నమై ఉండి హెూలీ పండగ సందర్భంగా మిత్రులందరు ఒకే చోట కలవడంచాలా సంతోషంగా ఉందని వారు అన్నారు,ఈ వేడుకల్లో. సిరిమల్లె శివ,శ్రీనాథ్,అభిలాష్, మదన్, రంజిత్ రెడ్డి, శ్రీనాథ్ రెడ్డి, శ్రీధర్ అభిలాష నరేడ్ల కిరణ్ రెడ్డి, శ్రీనాథ్ రెడ్డి,పాకాల రాజిరెడ్డి,మిత్ర బృందం.హెూలీ సంబరాల్లో పాల్గొని సంతోషం వ్యక్తం చేశారు.



## తుంగతుర్తి లో అంబరాన్నంటిన హోలీ సంబరాలు

తుంగతుర్తి ప్రతినిధి మార్చి 25 జన సముద్రం న్యూస్

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలో హెూలీ పండుగను పురస్కరించుకొని మండల వివిధ గ్రామాలలో కేంద్రంలో పాటు మండల పరిధిలోని గ్రామపంచాయతీలోని యువత మహిళలు రంగురంగుల రంగవల్లికలతో ఒకరికొకరు ఆప్యాయంతో పలకరిస్తూ రంగులు చల్లుకుంటూ హెూలీ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ హెూలీ పండుగ చెడుపై మంచి సాధించిన విజయ సంకేతంగా భావిస్తారని పేర్కొన్నారు. యువత మహిళలు పిల్లలు సైతం వీధిలో ఆడుతూ పాటలు పాడుతూ డాన్స్ చేస్తూ హెూలీ పండుగ సంబరాలు జరుపుకున్నారు. మండలంలోని డీజే ఎఫ్ జర్నలిస్టులో ప్రత్యేకంగా ప్రజలందరికీ హెూలీ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో.... డి జే ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఓరుగంటి శ్రీనివాస్ జిల్లా అధ్యక్షులు కొండగడుపుల ఎల్లయ్య మండల అధ్యక్షులు గుండ గాని రాము గౌరవ అధ్యక్షులు పోలేపాక రామచంద్రు అండెం సైదులు తడకమళ్ళ రమేష్, శివ, బమ్మరబోయిన శ్రీను, గోపగాని శ్రీను, ఎనగందుల శ్రీనివాస్ సుభాష్ రెడ్డి, సతీష్, మహిళలు యువత పాల్గొన్నారు.



## మానవ సంబంధాలు రోజు రోజుకీ దిగజారుతున్నాయి
## కన్న తల్లే కటికి పంపించింది

జన సముద్రం న్యూస్ చండూరు మార్చి 25నల్గొండ జిల్లా చండూరు మండలం బంగారుగడ్డ గ్రామంలోనీ హెూలీ పండుగ వేడుకలు ఘనంగా జరుగుతున్న సందర్భంలో ఘటన జరిగింది. స్థానిక ఆంజనేయ స్వామి దేవాలయం కొద్ది దూరంలో అటువైపు వెళ్తున్న మహిళకు రక్తంతో ఉన్న పసికందు కనపడడంతో ఆ మహిళ వెంటనే వెళ్ళీ గ్రామస్థులకు తెలియజేయాజేసింది. వెంటనే గ్రామస్తులు ఘటన స్థలానికి చేరుకుని 108 కు కాల్ చేశారు.ప్రస్తావించిన మగ బిడ్డను చూసి గ్రామస్తులు వాపోయారు.108 డాక్టర్స్ వచ్చే చూడగానే బాబు చనిపోవడంతో ఎంత ప్రయత్నించినా బ్రతకలేదు. వివరాలలోకి వెళ్తే ఆ గ్రామస్తులు చెప్పినా ప్రకారం హెూలీ పండుగ చందాలకు వచ్చిన వారు అయ్యివుంటారని అన్నారు. ఆస్తుల కోసం తోడబుట్టిన వారిపైనే దాడులు చేస్తున్న ఘటనలు అనేకం జరుగుతున్నయని అంతేకాక డబ్బుల కోసం ఆస్తుల కోసం సొంత వారిని దారుణంగా హత్య చేస్తున్న ఘటనలు ఉన్నాయి. ఇంకా దారుణం ఏమిటంటే.. ధనం కోసం పేగు బంధాలను కూడా అంగడిలో పెట్టేస్తున్నారనీ పండుగ రోజు ఇలా జరగడం చాలా బాధగా ఉంది అని ఆ గ్రామస్తులు అన్నారు.విషయం తెలుసుకున్న చండూరు ఎస్సై ఘటన స్థలాని పరిశీలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## మంజీర మంచి నీటి పైప్ లైన్ నిర్మాణం పనులను పరిశీలించిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ


**హఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని బిహెచ్ఈఎల్ ప్రధాన గేట్ నుండి కల్వరి టెంపుల్ వద్ద గల రిజర్వాయర్ వరకు మంజీర రోడ్డు లో రూ.40 కోట్ల రూపాయల అంచనా వ్యయం తో 7 కిలో మీటర్ మేర నూతనంగా చేపడుతున్న మంజీర మంచి నీటి పైప్ లైన్ నిర్మాణం పనులను పరిశీలించిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ.**



శేరిలింగంపల్లి హఫీజ్ పేట్ డివిజన్ మార్చ్ 25 జనసముద్రం న్యూస్ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ మంజీర మంచి నీటి పైప్ లైన్ నిర్మాణము పనులలో వేగం పెంచాలని, పనుల విషయంలో జాప్యం లేకుండా త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలి అని, మంచి నీటి పైప్ లైన్ నిర్మాణం పనులలో నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని, త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. మంచి నీటి పైప్ లైన్ నిర్మాణం పై పలు సూచనలు,సలహాలు ఇవ్వడం జరిగినది. అదేవిధంగా మంజీర రోడ్డు లో పాత పైప్ లైన్ 1960 లో వేయడం వలన పాతది అయిపోయి లీకేజీ లు ఏర్పడి నీటి వృధా అవుతుంది అని, లీకేజీ వలన రోడ్లు దెబ్బతినడం వలన చుట్టుపక్కల కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు అని , ఈ సమస్యను గౌరవ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి వర్యులు కేసీఆర్ దృష్టికి మరియు గౌరవ మాజీ మంత్రివర్యులు కేటీఆర్ దృష్టికి తీసుకుపోవడం జరిగినది అని, అప్పట్లో అసెంబ్లీ లో వారి దృష్టికి తీసుకువెల్లగా వెంటనే స్పందించి నిధులు మంజూరు చేయడం జరిగినది అని నేడు పనులు చేసుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని , ఎన్నో ఏండ్ల సమస్య నేటి తో తిరనుంది అని , లీకేజీల కు ఇక చెల్లు అని, ఇక్కడి ప్రాంత ప్రజలకు ఎంతో ఉపశమనం లభించింది అని , స్వచ్ఛమైన త్రాగు నీరు అందించడమే లక్ష్యం అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. ఎన్నో ఏండ్ల సమస్య నేటి తో తిరినది అని, ఈ రోజు శుభదినం అని మంచి నీటి సమస్యకు శాశ్వత పరిష్కారంగా మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటింటికి స్వచ్ఛమైన మంచి నీరు అందించడమే ధ్యేయం అని, అసంపూర్తిగా మిగిలిపోయిన మంచి నీటి పైప్ లైన్ నిర్మాణ పనులు ప్రారంభించుకోవడం ద్వారా కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే గాంధీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేయడం జరిగినది ,ఎన్నో సంవత్సరాల నుండి నెలకొన్న సమస్య నేటి తో తీరునని కాలనీ వాసుల కోరిక మేరకు పాత మంచి నీటి పైప్ లైన్ స్థానంలో కొత్త పైప్ లైన్ వేయటం జరిగినదిఅని,ఎన్నో ఏండ్ల కలుషిత నీటి సమస్యనుండి నేటి తో విముక్తి లభించింది అని ఇకనుండి సురక్షిత మంచినీరు ఇవ్వడం జరుగుతుందని చుట్టూ పక్కల కాలనీ వాసుల సమస్య నేటి నుడి తీరనుందని ఎమ్మెల్యే చెప్పటం జరిగినది.



## హోలీ పండుగలో గురుజు వారీవర్ యూత్ చిన్ననాటి స్నేహితులు




జన సముద్రం న్యూస్ మార్చి 25: రాజన్న సిరిసిల్ల జిల్లా మల్లారెడ్డిపేట విలేజ్ పండుగ సందర్భంగా చిన్ననాటి స్నేహితులందరూ కలిసి. హెూలీ పండుగను.రంగులు పూసుకుని సంతోషంగా సంబరాలు జరుపుకున్నారు. రోజు వారి పనిలో నిమగ్నమై ఉండి హెూలీ పండగ సందర్భంగా మిత్రులందరు ఒకే చోట కలవడంచాలా సంతోషంగా ఉందని వారు అన్నారు, హెూలీ సంబరాల్లో పాల్గొని సంతోషం వ్యక్తం చేశారు. మల్లారెడ్డిపేట్ విలేజ్లో హెూలీ పండుగ యూత్ ఘనంగా నిర్వహించడం జరిగింది హైదరాబాద్ మరియు చుట్టుపక్కల విలేజ్ లో ఉన్న యూత్ సభ్యులు విలేజ్ చేరుకోవడం జరిగింది మల్లారెడ్డిపేట విలేజ్ కి చేరుకోవడం జరిగింది గురుజు వారి యర్ యూత్ సభ్యులు హెూలీ పండుగను ఘనంగా ఉత్సవ కార్యక్రమంలో నిర్వహించడం జరిగింది యూత్ వారు ఫ్రెండ్స్ తో అలై బాలై ప్రోగ్రాం నిర్వహించుకోవడం జరిగింది



## హోలీ సంబరాలలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

ఎల్కతుర్తి మార్చ్ 25 జన సముద్రం( న్యూస్,) హనుమకొండ జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గం ఎల్కతుర్తి మండల కేంద్రంలో అంబరానంటిన కాంగ్రెస్ పార్టీ నాయకుల హెూలీ సంబరాలు.. ఈ సందర్భంగా మండల ప్రధాన కార్యదర్శి గొర్రె మహేందర్ మాట్లాడుతూ జీవితంలో హెూలీ పండుగ అనేది కులాలకు మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరు జరుపుకునే పండుగ జీవితంలో మరోసారి రాబోయే హెూలీ పండుగకు సంవత్సర కాలం పాటు అంగరంగ వైభవంగా ఆనందాలతో పిల్ల పాపలతో ఇంద్ర ధనస్సు వలె జీవితలలో సంతోషాలు నింపాలని ఆ భగవంతున్ని వేడుకుంటున్నానని మరోసారి ఈ విధంగానే హెూలీ పండుగ జరుపుకునే భాగ్యం ఆ దేవుని యొక్క ఆశీర్వాదాలు ప్రతి ఒక్కరిపై ఉండాలని వేడుకున్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు శీలం అనిల్ కుమార్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు రత్నాకర్ బీసీ సెల్ మండల అధ్యక్షులు గోడిశాల నరేష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాక రమేష్ అంబాల స్వామి చల్లా మల్లికార్జున్ చల్లూరి వేణు కొమ్మిడి శ్రావణ్ రెడ్డి ఇంద్రనగర్ గ్రామ శాఖ అధ్యక్షులు అంబాల రమేష్ రాజు వేణు వీణవంక రమేష్ చారి తదితరులు పాల్గొన్నారు



## హోలీ సంబరాలలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బిర్ల అయిలయ్య

యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి.25,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య తుర్కపల్లి మండలం నాగాయపల్లి తండాలో హెూలీ సంబరాల్లో పాల్గొన్నారు.ప్రజలందరి జీవితాల్లో హెూలీ సంబరాలు వెలుగులు నింపాలని ఆయన కోరుకున్నారు.తండాలో గిరిజనులతో హెూలీ సంబరాలను కుల మత బేధాలు లేకుండా ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు,గిరిజన మహిళలు కలిసి హెూలీ వేడుకల్లో డాన్స్ చేస్తూ రంగులు పూసుకుంటు పండుగ ఘనంగా జరుపుకున్నారు.



## వాసవి కన్యకాపరమేశ్వరి లలితా నగరేశ్వర దేవాలయం ప్రథమ వార్షికోత్సవం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జగదీశ్వర్ గౌడ్

శేరిలింగంపల్లి మార్చ్ 25 జనసముద్రం న్యూస్హాఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని హుడా కాలనీలోని వాసవి కన్యకాపరమేశ్వరి లలితా నగరేశ్వర దేవాలయం ప్రథమ వార్షికోత్సవం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని అమ్మవారి ఆశీర్వాదం తీసుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్.ఈ కార్యక్రమంలో నాయకులు శేరిలింగంపల్లి నాయిబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు రవి కుమార్ నాయి,సురేష్ గౌడ్,ప్రవీణ్ కుమార్,ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు లక్ష్మణ్ గుప్త,హెూప్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కొండా విజయ్,కోటేశ్వరరావు,కృష్ణ,శ్రీను,రాజు పాల్గొన్నారు.



## జన్నారం లో ఘనంగా హోలీ సంబరాలు

జన్నారం జన సముద్రం న్యూస్:మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలో సోమవారం రోజున అంబరానంటిన సంబరాల నడుమ హెూలీ పండగ సంబరాలను జన్నారం పట్టణంలోని శ్రీ రామ్ నగర్ కాలనీ వాసులు ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ జీవితంలో హెూలీ పండుగ అనేది కులాలకు మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరు జరుపుకునే పండుగని జీవితంలో మరోసారి రాబోయే హెూలీ పండుగకు సంవత్సర కాలం పాటు ఎదురుచూస్తూ అంగరంగ వైభవంగా ఆనందాలతో పిల్ల పాపలతో జరుపుకున్నమని ఇంద్ర ధనస్సు వలె జీవితలలో సంతోషాలు కోరుకుంటున్నామని అందరికీ సుఖ సంతోషాలు నింపాలని ఆ భగవంతున్ని వేడుకుంటున్నానని మరోసారి ఈ విధంగానే హెూలీ పండుగ జరుపుకునే భాగ్యం ఆ దేవుని యొక్క ఆశీర్వాదాలు ప్రతి ఒక్కరిపై ఉండాలని వేడుకుంటున్నామన్నారు ఈ కార్యక్రమం లో కాలనీ వాసులు పర్ల కనకయ్య , పిల్లి మల్లయ్య, పోతు సురేష్ ,కనికారపు గంగాధర్, సంద కృష్ణ, తదితరులు పాల్గొన్నారు .



## కవితల పోటీలో ప్రతిభ చూపిన రాజేశ్వరరావు

జనసముద్రంన్యూస్:లక్షెట్టిపేట:మార్చి 25:కవిసంధ్య సాహితీ సాంస్కృతిక సంస్థ యానాం వారు నిర్వహించిన 'డా. భట్టిప్రోలు దుర్గాలక్ష్మీ ప్రసన్న స్మారక వచన కవితా పోటీలు 2024' లో పట్టణానికి చెందిన ప్రముఖ కవి లేదాళ్ళ రాజేశ్వరరావు ప్రతిభ కనబరిచారు. వీరు రచించిన ఇనప్పెట్టె అనే కవిత కన్సోలేషన్ బహుమతికి ఎంపికైంది. ఈ మేరకు కవిసంధ్య మరియు భాషా సాంస్కృతిక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాదు లోని రవీంద్రభారతి లో నిర్వహించిన బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమంలో, ప్రఖ్యాత కవులు డా. శిఖామణి, కే. శివారెడ్డి, వాడ్రేవు చినవీరభద్రుడు తదితరుల చేతుల మీదుగా రాజేశ్వరరావు ఈ బహుమతిని అందుకున్నారు. ఈ సందర్భంగా సాహితీ స్రవంతి లక్షెట్టిపేట అధ్యక్ష కార్యదర్శులు శ్రీమతి ల్యాదాల గాయత్రి, నూటెంకి రవీంద్ర, కవులు గోపగాని రవీందర్, కందుల తిరుపతి, రాచకొండ శ్రీనివాస్, వేనంక చక్రవర్తి, ముత్యం మల్లేశం, అబ్దుల్ గఫార్, ఐ.వీ.సుబ్బాయమ్మ, భారతి, లేదాళ్ళ జయ తదితరులు కవిని అభినందించారు.

# భక్తులు ఆగ్రహిస్తేగాని స్వామివారికి నగలు అలంకరించని దేవాలయ అధికారులు





జన సముద్రం మార్చి 25 స్టాఫ్ రిపోర్టర్ ఉమ్మడి ఖమ్మం జిల్లా.భద్రాచలం నియోజకవర్గంలో ఉన్న వెంకటాపురం మండల కేంద్రంలో ఉన్న పద్మావతి అలివేలు మంగ సమేత వెంకటేశ్వర స్వామి వారికి హెూలీ పౌర్ణమి నాడు ప్రతి సంవత్సరం ఘనంగా కళ్యాణం నిర్వహిస్తారు.గతంలో వలె ఈ సంవత్సరం హెూలీ పౌర్ణమి నాడు పద్మావతి అలివేలు మంగసమేత వెంకటేశ్వర స్వామి కళ్యాణం కన్నుల పండువగా వేద పండితుల మంత్రోచ్ఛారణలతో అంగ రంగ వైభవంగా జరుగుతోంది. భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు దంపతులు స్వామివారి కల్యాణానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక హైకోర్టు న్యాయవాది పిట్టా శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కళ్యాణం సందర్భంగా స్వామివారికి నగలు అలంక రించాలని దేవస్థానం ఈవో సత్యనారాయణను భక్తులు కోరారు. శాసనసభ్యులు డాక్టర్ వెంకట్రావు అక్కడ ఉన్న సమయంలోనే స్వామివారి బంగారు ఆభరణాల గురించి దేవస్థానం %జూ% ను భక్తులు కోరడంతో నగలు లాకర్ లో వున్నాయని ఆలయ ధర్మ కర్త అనారోగ్యం కారణంగా లాకర్ లో పెట్టిన దేవుడు నగలు బ్యాంక్ లాకర్ నుండి తీయడం కుదర లేదు అని అన్నారు.ఈ విషయం %జవీ% రేవంత్ రెడ్డి గారి దృష్టికి, సెంట్రల్ మినిష్టర్ కిషన్ రెడ్డి గారు, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గారు దృష్టికి తీసుకు వెళ్తామని స్వామివారి 100 ఎకరాల భూ మాన్యాలను స్వామివారి నగలను అపహరిం చిన వారిపై చర్యలు తీసుకోమని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతామని భక్తులు హెచ్చరించడంతో రంగరాజు వద్ద ఉన్న నగలను వెంటనే తీసుకొని వచ్చి స్వామివారికి అలంకరించారు. ఈ సంఘటనతో స్వామివారి కళ్యాణం తిలకించడానికి వచ్చిన వేలాదిమంది భక్తులు హర్షం వ్యక్తం చేస్తూ ఈ విషయాల పై పూర్తి విచారణ జరిపి స్వామివారి సంపద లను అపహరిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం గారికి విజ్ఞప్తి చేశారు. ప్రతి ఏటా హెూలీ పండుగ నాడు అత్యంత వైభవంగా జరిగే స్వామివారి కళ్యాణ వేడుకలను వేలాది మంది భక్తులు దర్శించి గోవింద నామ స్మరణతో పరవశించి పోయారు.





## దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హోలీ సంబరాలు

జన సముద్రం దేవరకొండ ప్రతినిధి మార్చి:25దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ భవనమునందు ఈరోజు హెూలీ సంబరాలు సభ్యులు చిన్నారులతో కలిసి హెూలీ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు ఎన్. వి . టి మాట్లాడుతూ హెూలీ పండుగ వసంత రుతువు వస్తుందనడానికి సాంకేతికంగా భావిస్తారని, కుల మత భేదాలు లేకుండా చేసుకునే ఒక గొప్ప పండుగని, అలకలు అసంతృప్తులు కోపాలు ఎలాంటి ఉన్న ఈ హెూలీ రోజున మనకు దగ్గరగా ఉన్న వారితోనే మాట మాట కాకుండా మనసుకు దగ్గర మానసిక దూరాన్ని తగ్గించుకొని రంగులు చల్లుకుంటూ సంతోషాన్ని పంచుకుంటారని మన జీవితం రంగుల మయమని ప్రపంచమే రంగుల మయమని ఈ హెూలీ అందరూ సంతోషంగా జరుపుకోవాలని హెూలీ శుభాకాంక్షలు తెలియజేసినారు. అనంతరం రంగులు చల్లుకుంటూ కోలాటాలాడుతూ నృత్యం చేస్తూ హెూలీ సంబరాలు దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ భవన్ నందు జరుపుకున్నారు. అనంతరం దేవరకొండ స్పోర్ట్స్ అధ్యక్షుడు ఎన్ . వి.టి ని రంగుల నీళ్లు చల్లుతూ ఆట పాట లతో కేరింతలు కొట్టారు






## ధర్మ సమాజ్ పార్టీ సభ్యత్వంనమోదు ప్రారంభ కార్యక్రమం ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కన్వీనర్ శ్రీను మహారాజ్

జన సముద్రం న్యూస్ నాంపల్లి మార్చి 25నాంపల్లి మండలంలో ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కన్వీనర్ శ్రీను మహారాజ్ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ మండలం లో ఉన్న బీసీ.ఎస్సీ.ఎస్టీ లకు రాజ్యాధికారం రావడానికి ప్రతి గ్రామంలో పార్టీ బలోపేతం చేయాలని కోరారు మరియు ధర్మ సమాజ్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కన్వీనర్. ఎన్.వై గిరి మహారాజ్, మండల కన్వీనర్.సుధాకర్ మహారాజ్, కో.కన్వీనర్స్ సురేష్ మహారాజ్, చిరంజీవి మహారాజ్, మండల నాయకులు నరేందర్ మహారాజ్, మోహన్ మహారాజ్, గిరిప్రసాద్ మహారాజ్, మహేష్ చారి, అనిల్ యాదవ్, రాజు మహారాజ్, రమేష్ మహారాజ్ ఇ.వెంకట్ తదితర ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## హోలీ శుభాకాంక్షలు తెలిపిన బిజెపి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్



యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి.25,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ భువనగిరి పార్లమెంట్ బిజెపి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.తాను ఒక నిబద్ధత కలిగిన నాయ కులమని ప్రజాసేవే లక్ష్యంగా ముందు కొస్తు న్నామన్నారు.గతంలో భువనగిరి ఎంపీగా ఉన్నప్పుడు పార్టీలకు కుల మతాలకు అతీతంగా పార్లమెంట్ ను అభివృద్ధి చేశామన్నారు.ఇదంతా ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలన్నారు.ప్రతి ఒక్క బీజేపీ నాయకుడు కార్యకర్త సమిష్టిగా పనిచేసే బిజెపిని గెలిపించాలని కోరారు.



## కామేపల్లి లో ఆనందోత్సవాల మధ్య హెూలీ సంబరాలు

కామేపల్లి జనసముద్రం మార్చి 25మండలంలోని పలు గ్రామాల్లో హెూలీ సంబరాలు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. తెల్లవారుజాము నుండి తమ తమ స్నేహితులను వెంట వేసుకొని వెళ్లి మిగతా స్నేహితుల ఇళ్ళకి వెళ్లి రంగులు పూసి రంగోలి ఆడుకున్నారు. అదేవిధంగా పలు గ్రామాల్లో మహిళలు డప్పులతో నృత్యాలు చేస్తూ సంబరాలు జరుపుకున్నారు గ్రామంలో పండితాపురం గ్రామంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు డిసిసిబి డైరెక్టర్ మేకల మేకల మల్లి బాబు యాదవ్ నివాసానికి వెళ్లి పలువురు యువత, మహిళలు హెూలీ శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా రంగులు పూసుకున్నారు.

## భువనగిరి శివాలయంలో ప్రత్యేక అభిషేక పూజలు



యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి.25,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ భువనగిరి పట్టణ కేంద్రంలోని శ్రీ పచ్చల కట్ట చండి భువనేశ్వరి సోమేశ్వర ఆలయంలో అలాగే రెడ్డి వాడలోని భవాని రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక అభిషేకలు, పూజలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పట్టణంలోని భక్తులు అధిక సంఖ్యలో స్వామివారి అభిషేకంలో పాల్గొని పూలు,పండ్లు,ధూప దీప నైవేద్యం సమర్పించి ముక్కులు చెల్లించుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,భక్తులు పాల్గొన్నారు.



## రైల్వే కోడూర్.. ముస్లిం మైనార్టీ నాయకులు మస్తాన్,. మహిళ నాయకురాలులిమంజులమ్మ..మరియు అజీమును, కలిసిన "గోశాల దేవి" రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే మన లక్ష్యం అంటున్న "గోశాల దేవి"

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ మార్చ్ 25 జనసముద్రంఅన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం కోడూరు మండలం టిడిపి ముస్లిం మైనార్టీ నాయకులు మస్తాన్, రైల్వే కోడూరు మహిళా నాయకురాలు మంజులమ్మ, అజీమ్ ను కలిసిన కాంగ్రెస్ పార్టీ అన్నమయ్య జిల్లా మహిళా అధ్యక్షురాలు గోశాల దేవి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నల్ల కదిరిగాళ్ళ శాంతయ్య రైల్వే కోడూర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నన్నుం శివకృష్ణ కోడూరు మండల అధ్యక్షుడు అహ్మద్ టిడిపి నాయకులు మస్తాన్ గారి నివాసము కలసి 2024లో శ్రీ రాహుల్ గాంధీ గారిని ప్రధానిని చేయడమే మన లక్ష్యం కనుక ఎస్సీ బీసీ మైనార్టీల.మందరము కలిసి కోడూరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయాలని గోశాల దేవి శాంతయ్య మండల అధ్యక్షుడు సయ్యద్ అహ్మద్ పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిగమాల రవి మరియు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు



## వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ని వీడి తెలుగుదేశం పార్టీలోకి చేరికలు

జనసముద్రంన్యూస్, మార్చి 25, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, మాచర్ల.మండలంలోని చింతల తండా గ్రామం లో వైసిపి పార్టీ ని వీడి 25 కుటుంబాల వారు టీడీపీ పార్టీ లోకి చేరారు. వారికి తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీల ఉమ్మడి యంఎల్ఏ అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి కండువా కప్పి సాదరంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు నేరేటి వీరాస్వామి యాదవ్, బొల్లా వెంకటేశ్వర్లు చౌదరి, సూర్యనాయక్ , ఆడెపు కోటయ్య, సైదారావు, సాంబశివరావు, శ్రీను నాయక్, సీత అంజి మరియు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## పోలి సుబ్బరామిరెడ్డి చంగమ్మ దంపతుల జ్ఞాపకార్థం గొప్ప అన్నదానం

### పోలి బాలిరెడ్డి, సుగుణమ్మ గౌతమ్ రెడ్డి, చరణ్ రెడ్డి కుటుంబం

కొర్లకుంట/రైల్వే కోడూరు జనసముద్రం న్యూస్ మార్చ్ 25ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం రాళ్లచెరువు పల్లె గ్రామపంచాయతీ పెద్దలు కీర్తిశేషులు పోలి సుబ్బరామిరెడ్డి అంగడి సుబ్బరామిరెడ్డి/పోలీ చెంగమ్మ దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారుడు పోలి బాలిరెడ్డి కొర్లకుంట క్రాస్ రోడ్డు నందు నివాసం ఉంటున్న నివాసులు వారి కోడలు పోలి సుగుణమ్మ వారి మనవళ్లు గౌతమ్ రెడ్డి చరణ్ రెడ్డి కుటుంబం సమేతంగా ఓబులవారిపల్లి మండలం అప్పారావు సర్కిల్ కాశీనగరం నందు వెలసి ఉన్న జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం సందర్శించి వృద్ధులకు దివ్యాంగులకు బాల బాలికలకు గొప్ప అన్నదానం వారి చేతుల మీదుగా వడ్డించారు ఆశ్రమంలో ఆకలి తీర్చుకున్న ప్రతి ఒక్కరూ పోలి బాలిరెడ్డి కుటుంబానికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారుఇలాగా మంచి హృదయం ఉన్న దాతృ దయా హృదయం కలిగిన దాతలు పిల్లల పుట్టిన రోజులు పెద్దల పుట్టినరోజులు మరియు పెళ్లి రోజులు మరియు ఎలాంటి శుభకార్యాలైన అన్నదానం జరిపించవలసిన వారు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు 970310575 5,7386101853



## జూలకంటి బ్రహ్మారెడ్డి సమక్షంలో టిడిపిలో చేరిన కారంపూడి వైసిపి దళిత నాయకులు



జనసముద్రంన్యూస్ మార్చి 25, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, కారంపూడి.కారంపూడి లో మాల సామాజిక వర్గానికి చెందిన 20కుటుంబాల వారు వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీని వీడి మాచర్ల నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి సమక్షంలో టిడిపి పార్టీలో చేరడం జరిగింది. వారికి బ్రహ్మారెడ్డి కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా టిడిపి నాయకులు మరియు కారంపూడి మాజీ వైస్ ఎంపీపీ కర్ణ అమర సైదారావు మరియు కారంపూడి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నియోజకవర్గ ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలియజేసిన జూలకంటి



జనసముద్రంన్యూస్, మార్చి 25, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, మాచర్ల.నియోజకవర్గ టిడిపి, జనసేన, బీజేపీ పార్టీల నాయకులకు, కార్యకర్తలకు మరియు ప్రజలకు మాచర్ల నియోజకవర్గ ఉమ్మడి యంఎల్ఏ అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ హెూలీ పండుగ ప్రతి ఒక్కరీ జీవితాలలో ఆనందాన్ని నింపాలన్నారు




## జ్ఞానపురం లో పోస్టల్ సేవలను ప్రారంభించాలి

జనసముద్రం న్యూస్, జ్ఞానపురం,విశాఖపట్నం,మార్చ్25,జ్ఞానపురంలో పోస్టాఫీసు ను ఏర్పాటుచేయాలని పోస్టల్ సేవలను తిరిగి ప్రారంభించాలని జ్ఞానపురం ప్రాంతానికి చెందిన ప్రజలు కోరుతున్నారు,,3నెలల క్రితం జ్ఞానపురం మున్సిపల్ జోనల్ అఫీస్ పునర్ నిర్మాణ పనులు నిమిత్తం తాము పోస్టాఫీసు ను రైల్వే స్టేషన్ వద్ద అర్ యం యస్ కార్యాలయం వద్దకు మారుస్తున్నమ్మని జ్ఞాపురంలో ఏదైనా రూం అద్దెకు దొరికితే తిరిగి జ్ఞానపురనికి మారుస్తామని పోస్టల్ సిబ్బంది చెప్పారని కానీ ఇప్పటి వరకు జ్ఞనపురంలో పోస్టాఫీసు ను తిరిగి ఏర్పాటు చెయ్యలేదని తాము పోస్టల్ లావాదేవీల కొరకు తాము రైల్వే స్టేషన్ పోస్టాఫీసు కు గానీ లేకపోతే వెలం పేట హెడ్ పోస్టాఫీసు కు వెళుతున్నామని ఇది చాలా కష్టం గా ఉంటుందని ముఖ్యంగా మహిళలు వృద్దులు చాలా ఇబ్బందులు పడుతున్నారని తమ వద్ద నెల అయిన తరువాత ఏంతో కొంత మిగులు మొత్తాన్ని పోస్టాఫీసు లో తమ యొక్క ఖాతాలో జమ చేసేవరమని కానీ ఇప్పుడు ఈ ప్రాంతంలో పోస్టాఫీసు లేకపోవడం వలన అ డబ్బులు వృధాగా ఖర్చు అవుతున్నాయని అసంఘటిత రంగానికి చెందిన కొంతమంది పురుష కార్మికులు మహిళ కార్మికులు చెబుతున్నారు ,ఇప్పటికైనా సంభదిత పోస్టల్ అధికారులు స్పందించి జ్ఞా నపురంలో పోస్టాఫీసు సేవలను తిరిగి ప్రారంభిస్తారని తాము ఆశిస్తున్నామని చెబుతున్నారు,,





## స్వతంత్ర అభ్యర్థి గా ప్రచారం చేస్తున్న పుట్టా కుమార్

(జనసముద్రం న్యూస్, ఏలూరు జిల్లా )ఉంగుటూరు నియోజకవర్గం స్వతంత్ర అభ్యర్థి గా అసెంబ్లీ సర్వత్రిక ఎన్నికలో పోటీ చేస్తున్న జర్నలిస్ట్ పుట్టా కుమార్ తమ ఎన్నికల ప్రచారం లో కొనసాగుతున్నారు. ప్రలోబలకు లొంగకుండా ప్రజలు తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని పుట్టా కుమార్ కోరారు. ఉంగుటూరు నుంచి నారాయణపురం హైవే రోడ్డు లో పాదయాత్ర ద్వారా తమ ప్రచారం కొనసాగించారు.



## డిండి మండల కేంద్రంలో హోలీ సంబరాలు



జనసముద్రం న్యూస్ మార్చి 25: డిండి ప్రతినిధినల్లగొండ జిల్లా డిండి మండల కేంద్రంలో పౌర్ణమి హెూలీ పండుగను పురస్కరించుకొని సోమవారం గ్రామంలోని యువకులు, చిన్నారులు,మహిళలు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరిస్తూ,హెూలీ శు భాకాంక్షలు తెలుపుతూ,రంగులను పూసుకొని హెూలీ పండగ సంబరాలు జరుపుకున్నారు.స్థానిక రాజీవ్ గాంధీ చౌరస్తాలో యువకులు డిజే పాటలతో నృత్యాలు చేస్తూ, ఆనందోత్సాహాలతో హెూలీపండగ సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోజువారి పనిలో నిమగ్నమై ఉండి హెూలీ పండుగ సందర్భంగా మిత్రులందరూ ఒకే చోట కలుసుకొని హెూలీ జరుపుకోవడం సంతోషంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏటి కృష్ణ, బాదమోని శ్రీనివాస్ గౌడ్,పున్న దినేష్,భయ్యా మల్లయ్య,బొల్లె శైలేష్,గాయాల రాఘవేందర్,వావిళ్ళ అంజి, చంద్రయ్య గౌడ్,చింతపల్లి నరేష్, బుషిపాక గోవర్ధన్,జయవర్ధన్, గడ్డమీది సాయి,రజినీకాంత్ చారి, రవిశంకర్,బద్దుల వెంకటేష్, కటికర్ల పర్వతాలు,కిట్టు,ప్రశాంత్ చారి,మూడవత్ కృష్ణ,బుసిపాక బాలయ్య తదితరులు పాల్గొన్నారు.



## అనాధ వృద్ధురాలికి అంతక్రియలు

యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి.25,నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ భువనగిరి మండలం రాయగిరి సహృదయ అనాధ ఆశ్రమంలో మృతి చెందిన జగిత్యాల జిల్లాకు చెందిన చంద్రకళకు హిందూ సాంప్రదాయం ప్రకారం ఆశ్రమ నిర్వాహకులు అంతక్రియలు నిర్వహించారు.నిర్వాహకురాలు యాకుబీ కుండ పట్టి దహనసంస్కారాలు చేశారు మానవత్వం చాటుకున్న ఆమెను జిల్లావాసులు అభినందిస్తున్నారు. ఇది ఒక్కటే కాదు దాదాపుగా 200 మందికి ఇలా దహనసంస్కారాలు నిర్వహించామన్నారు.మృతురాలి కుటుంబీకుల ప్రవర్తన ప్రతి ఒక్కరి మనసును కలచివేసింది.



## హోలీ పండుగ అందరి జీవితాల్లో సంతోషం కలిగించాలని, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మార్చ్ 25

సోమవారం నాడు, కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో హెూలీ పండుగ వేడుకలు జిల్లా ఎస్పీ సుధీర్ రామనాధ్ కెకన్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, ట్రైనింగ్ ఐపీఎస్ చేతన్ పండరి, డిఎఫ్ఓ విశాల్ బత్తుల,అదనపు ఎస్పీ చెన్నయ్య తదితర జిల్లా ఉన్నతాధికారులు, పోలీస్ అధికారులు తదితరులు హెూలీ వేడుకల్లో పాల్గొన్నారు...

# కోరిన ఆర్టిఐ సమాచారం ఇవ్వాలని డీఈఓ కు కలెక్టర్ ఆదేశాలు





జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 25 మార్చికరీంనగర్ డీఈఓ జనార్ధన్ రావు కు సంబంధించిన సర్టిఫికెట్లు 7వ తరగతి, 10 వ తరగతి, ఇంటర్, డిగ్రీ, బి.ఎడ్ సర్టిఫికెట్లు, పుట్టిన తేదీ వివరాలు జిరాక్స్ ప్రతులు, సర్వీస్ బుక్ లో నమోదు కాపాడిన పుట్టిన తేదీ వివరాలు మరియు డీఈఓ ఆఫీస్ కు వివిధ రూపంలో మంజూరు కాపాడిన ఫండ్స్ (నిధులు), తీర్మాణాలు, యూసీలు , ఐటి చెల్లింపులు తదితర వివరాలను "సమాచార హక్కు చట్టం" (ఆర్టిఐ) ద్వారా కోరగా స్పందించిన కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేల సత్పతి మేడం కోరిన ఆర్టిఐ సమాచారం విధిగా అందించాల్సిందిగా డీఈవో కరీంనగర్ సి.హెచ్. వి.యస్. జనార్ధన్ రావుకు ఆదేశాలు జారీ చేశారని ఫిర్యాదుదారుడు ప్రభుత్వ ఉపాధ్యాయుడు రాం. రాజయ్య మాట్లాడుతూ ఒక ప్రకటనలో తెలిపారు.అదేవిధంగా డీఈవో కరీంనగర్ జనార్ధన్ రావు వినియోగించే ప్రభుత్వ వాహనం నెంబరు, పెట్రోల్/ డీజిల్ బిల్లు రసీదులు, పాఠశాలల తనిఖీలు– పర్యవేక్షణలు (టూర్ డైరీలు) తదితర వివరాలు అడుగగా మౌనంగా ఉండడం మరో విశేషం.డీఈవో ఆఫీస్ కు రావద్దని ఆంక్షలు పెడుతున్నారు. పలువురితో ఫోన్లు చేయిస్తూ తీవ్ర భయభ్రాంతులకు గురి చేస్తున్నారు.నా మీదనే ఆర్టిఐ పెడతావా అంటూ పరోక్ష వేధింపులకు గురి చేస్తున్నారని రాం. రాజయ్య ఆవేదన వ్యక్తం చేశారు.డీఈవో కార్యాలయం (ఆఫీస్) కు సంబంధించిన లెక్కలు నీకు అవసరం లేదు అంటూ దాటవేసే ధోరణి కనబరచడం, కాలయాపన చేయడం గమనార్హం.డీఈఓ కార్యాలయం సిబ్బందిని, కొంతమంది భజన బ్యాచ్ లను, బానిసత్వం కనబరచే మరికొన్ని ఉపాధ్యాయ సంఘాల నాయకులను నా మీదకు ఉసి గొల్పుతూ పైశాచిక ఆనందం పొందడం మరో విశేషం.నాకు(రాం. రాజయ్య) కు ఏమి జరిగినా డీఈవో జనార్ధన్ రావు, డీఈవో అనుచరులు, డీఈఓ కార్యాలయంలో కొందరు సిబ్బంది, మరియు వంతడుపుల గణితం మేడం (స్పోర్ట్స్ స్కూల్) భర్త వేణు, భేతి రాజేందర్ అతని అనుచరులు ప్రధాన కారణం అవుతారు.ఈ విషయంపై కరీంనగర్ జిల్లా కలెక్టర్ "పమేలా సత్పతి" మేడం ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు."సమాచార హక్కు చట్టం" (ఆర్టిఐ) పై అశ్రద్ధగా ఉన్న డీఈవో సి.హెచ్. వి.యస్. జనార్ధన్ రావు పై తగువిధంగా చర్యలు గైకొనాలని ప్రశ్నించే గొంతుక, ప్రభుత్వ ఉపాధ్యాయుడు రాం. రాజయ్య ఒక ప్రకటనలో కరీంనగర్ జిల్లా కలెక్టర్ "పమేల సత్పతి" మేడం కు విజ్ఞప్తి చేశారు.

# పేలుళ్ల పై వెంటనే ఎఫైర్ నమోదు చేయాలి : రమాదేవి





జన సముద్రం జమ్మికుంట ( టౌన్ ) న్యూస్ ప్రతినిధి: 25 మార్చి కరీంనగర్ పట్టణం నడిబొడ్డున 40 డివిజన్ వావిలాలపల్లి ఎస్పీ రెసిడెన్సి ఎదురుగా గుండ్ల హనుమాన్ ఆలయం ప్రక్కన సెప్టెంబర్ మాసం 2022 సంవత్సరంలో భారీ పేలుళ్లు జరిపినారు. దీనిపై స్థానికులు అనేకమంది ఫిర్యాదులు చేయగా నేటికీ %ఖీ×=% నమోదు చేయలేదు ఆ ప్రాంతంలో నివాసం ఉంటున్న రమాదేవి కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారాన్నిస్తూ వాస్తవాన్ని తెలియపరిచినారు గతంలో పోలీసులు వారి నీ విచారించి రికార్డు చేసినారు. తదుపరి స్థానికంగా ఉన్న సీసీ పోటీలను సేకరించి, రమాదేవి ఇంటికి జరిగిన నష్టాన్ని పోలీస్ అధికారులు గుర్తించినారు. ఆలయ కమిటీ సభ్యులు, ఎస్పీ రెసిడెన్స్ సభ్యులు స్థానికులు అనేకమంది ఫిర్యాదు చేయగా, 80 సంవత్సరాల వయసు గల రమాదేవి వాస్తవాన్ని పోలీసులకు వివరించి నిర్భయంగా మాట్లాడడం జరిగింది. పోలీసులకు లకు కారకుడైన ఒంటెల సత్యనారాయణ రెడ్డి ఒంటెల సుమా వారి అనుచరులను గుర్తించి వివరించింది. దీనిలో కక్ష భాగంగా రమాదేవి ఇంటికి తరచూ వస్తూ బెదిరిస్తూ ఎలాంటి సాక్ష్యం చెప్పరాదని, ఎలాంటి సమాచారం ఇవ్వరాదని, బెదిరిస్తూ దౌర్జన్యం చేస్తూ తీవ్రంగా ఒత్తిడి చేయడం జరిగింది. వాటన్నింటినీ ఎప్పటికప్పుడు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఆమె ఇంటిపై అనేకసార్లు దౌర్జన్యం చేస్తూ గుండాలను పెట్టుకొని అక్రమంగా ఆమె ఇంటి అద్దులను చెరిపివేసి, అనేకసార్లు ఇంటిపై అక్రమ నిర్మాణాలు చేపట్టినారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెడతామని వారి అనుచరులతో ఇంటికి వచ్చి రమాదేవి మరియు రమాదేవి కుమారుడు శ్రీనివాస్ తో పాటు కుటుంబ సభ్యులు అడ్డు వచ్చి వారిని జరిగింది. దానితో మరోసారి పోలీసు అధికారులకు ఫిర్యాదు చేయగా ఎలాంటి చర్యలు తీసుకోకపోగా రసీదు కూడా ఇవ్వలేదు. దానితో వారు జిల్లా పోలీసు అధికారులతో పాటు జిల్లా రెవెన్యూ అధికారులు జిల్లా యంత్రాంగం తో పాటు జిల్లా కలెక్టర్ కు పలు మార్లు ఫిర్యాదు చేయడంతో పాటు రాష్ట్ర గవర్నర్కు ఫిర్యాదు చేయడం జరిగింది. దీనితో వారి వేధింపులు తీవ్రంగా పెరిగాయి. అవసరమైతే మీ మీద దాడి చేస్తామని నా అనుచరులు మిమ్మల్ని కిడ్నాప్ చేస్తారని పోలీసులు సైతం రాత్రి వచ్చి ఎత్తుకెళ్తారని అనేక విధాలుగా తీవ్రంగా బెదిరిస్తూ కేసులు వెనక్కి తీసుకోవాలని తీవ్ర ఒత్తిడికి గురి చేయడం జరిగింది. దీనితో రమాదేవి వయసు రీత్యా తీవ్ర ఆందోళనకు భయాందోళనకు గురి కావడం వల్ల ఆమెతోపాటు కుటుంబ సభ్యులు తీవ్ర అస్వస్థకు గురయ్యారు. ఒకానొక దశలో మారణాయుధాలను చేత భూమి ఇంటికి రావడంతో తీవ్ర భయాందోళనకు గురి అవ్వడం జరిగింది. అనేకమార్లు పోలీసులు గ్రూపులు గ్రూపులుగా ఇంటికి వచ్చి పై అధికారులు పిలుస్తున్నారని పోలీస్ స్టేషన్కు రావాలని తీవ్ర ఒత్తిడి చేయడం జరిగింది. దీంతో ఆమె కుమారుడు శ్రీనివాస్ కూడా అస్వస్థకు గురి అవ్వడం జరిగింది. పై సంఘటనలన్నింటినీ జిల్లా కలెక్టర్ తో పాటు గవర్నర్కు స్వయంగా ఫిర్యాదులు చేయడం జరిగింది. అయినా నువ్వు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో మెజిస్టీరియల్ విచారణ చేయాలని రెవెన్యూ యంత్రాంగం జిల్లా కలెక్టర్లు ఆమె ఆమె కుమారుడు శ్రీనివాస్ కోరడం జరిగింది. ఆర్డిఓ మహేశ్వర మరియు నగరపాలక సంస్థ కమిషనర్ సంయుక్తంగా వచ్చి పేలుళ్లు జరిగిన ప్రాంతాన్ని పరిశీలించి రమాదేవి కుటుంబానికి జరిగిన నష్టాన్ని అడిగి తెలుసుకున్నారు.



## స్వర్గీయ కళాకారులను స్మరించుకుందాం

మునగాల జనసముద్రం న్యూస్ మార్చి 25మునగాల మండలం రేపాల గ్రామ వెలుగు నాట్యమండలి స్థాపకులు కీర్తిశేషులు కోదాటి లక్ష్మీ నరసింహారావు శత జయంతిని పురస్కరించుకొని అలనాటి కళాకారులను స్మరించుకోవడం జరిగింది. నాటి అలనాటి చదువులు కలిగిన వారిని ఎంతో శ్రమతో కళాకారులుగా తయారుచేసిన గొప్ప రచయిత నటుడు కేఎల్ రావు. ఆయన తెలంగాణ తొలి మాండలిక రచయిత . ఆయన నాటకాలపై పరిశోధన చేసి డాక్టర్ కే రాజేశ్వరి పీహెచ్డీ పట్టా పొందారు అని ఈ కార్యక్రమ నిర్వాహకులు గవిని ఆంజనేయులు అన్నారు. ఈ కార్యక్రమ ముఖ్యఅతిథి పందిరి పుల్లారెడ్డి మాట్లాడుతూ గ్రామ వెలుగు నాట్యమండలి నాటి కళాకారులు రవీంద్ర భారతి తో సహా రాష్ట్రంలో ఎన్నో నాటక పోటీలలో పాల్గొని ఉత్తమ కళాకారులుగా ప్రశంసలందుకున్నారు. రాష్ట్రంలో మారుమూల కు గ్రామమైన రేపాలకు గుర్తింపు తెచ్చిన కళాకారులను స్మరించుకోవటం తమ అదృష్టమని అన్నారు. దేవస్థాన మాజీ చైర్మన్ గడ్డం గోవర్ధన్ రెడ్డి కళాకారుల వారసులను శాలువాతో సత్కరించి మెమొంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం చైర్మన్ సారిక చినరామయ్య నీలకంఠం రమేష్ . బెజవాడ సీతారాములు. మాచర్ల రామయ్య .అక్కిరాజు గోపాలకృష్ణరావు .కందిబండ మోహన్ .రావుకందిబండ ఉపేందర్ .తదితరులు పాల్గొన్నారు



## పర్వదినం క్రీస్తు యేసు రాజుగా జయహెూ హెూసన్న

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మార్చ్ 25 తెలియపరుస్తూ నిన్నటి దినం మట్టల ఆదివారం పర్వదినం క్రీస్తు యేసు రాజుగా జయహెూ హెూసన్న జయము జయము ప్రభువు పేరట వచ్చినవాడు స్తుతింపబడును గాక అని సంఘస్తులు అందరూ కలిసి పురస్కరించుకున్నారు రాము రాత్య తండా, వెంనూర్ గ్రామంలో , దేవునికే మహిమ కరంగా మట్టల ఆదివారం జరిగింది ఈ శుభాకార్యానికి పాస్టర్ లాలునాయక్, సంఘము మరియు, సంఘ పెద్దలు, గుగులోత్ లచ్చిరాం, గుగులోత్ రవి, బానోత్ మాల్సూర్ నాయక్, గుగులోత్ బధ్య నాయక్ మరియు గుగులోత్ సైదా నాయక్, పాల్గొన్నారు

## ఆర్టీసీ డ్రైవర్ గుండెపోటుతోని మృతి

ఎల్కతుర్తి మార్చి 25 జన సముద్రం న్యూస్ఎల్కతుర్తి మండలంలోని ఎల్కతుర్తి గ్రామానికి చెందిన గూడెల్లి బిక్షపతి 50 అనే వ్యక్తి గుండెపోటుతోని ఉదయము మరణించడం జరిగినది వృత్తిరీత్యా ఆర్టీసీ డ్రైవర్ హుజరాబాద్ డిపోల గత కొన్ని సంవత్సరములుగా పనిచేస్తూ అందరితో కలిసిమెలిసి ఉంటూ డిపోలో ఇప్పటివరకు ఎలాంటి రిమార్కు లేకుండా వృత్తిరీత్యా ఏనాడైనా డ్యూటీకి లీవ్ పెట్టేవాడు కాదని కుటుంబీకులు తెలిపారు మృతునికి భార్య ఒక కుమారుడు ఉన్నారు మృతిని మరణంతో ఎల్కతుర్తిలో మృతిని బంధువులు ఆర్టీసీ డ్రైవర్లు మృతిని కుటుంబాన్ని సంతాపం తెలిపారు



## రామచంద్రపురం కాలనీలో గోర్సిక్ వాడి గోర్ సేన ఆధ్వర్యంలో ఘనంగా హెూలీ సంబరాలు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మార్చి 25 బంజారా సంప్రదాయంలో దూండ్ హెూలీ సంబరాలు ఘనంగా నిర్వహించారు. బంజారాలు ప్రత్యేక గౌరవాన్ని నాయకత్వం కలిగి ఉంటారు .వీళ్ళు బంధువులు ఇంటికి వచ్చినప్పుడు బంజారా లను చూసి సాంప్రదాయ సిద్ధాంతాలను నేర్చుకోవాలని నైతిక విలువలు మానవీయ విలువలు పాటించిన వారిలో ముందంజలో బంజారాలు ఉంటారు. కానీ ఏ మత గ్రంథాలు ఏ చరిత్రకారులు ఏ పుస్తకాలలోనూ బంజారాల చరిత్రను రాయలేదు. ఏ చరిత్ర చూసినా ఏమున్నది గర్వకారణం .ఈ నాగరిక సమాజంలో పూర్వం నుండి బంజారా బిడ్డలు మోసపోతూనే ఉన్నారు కావున బంజారాల సాంస్కృతి సాంప్రదాయాలు కట్టుబాట్లు ఎంతో గొప్ప వైనవని ప్రత్యేకమైన వని చెబుతూ ఉంటారు.వీరి గురించి గోర్ సిక్కు వాడి గోర్ సేన చాటి చెప్పడంలో ముందుంజలో ఉంటారు కావున ఈరోజు మహబూబాబాద్ జిల్లాలో రామచంద్రపురం కాలనీలో హటియానాయక్ ఇంటి ఆవరణలో దుండ్ హెూలీ అనే కార్యక్రమం గోర్ సిక్ వాడి బంజారా జాతి నాయకులతో ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది గోర్సిక్ వాడి ప్రతి బంజారా బిడ్డలను బంజారా జాతిని ఏకం చేసే కార్యక్రమంలో ముందంజలో ఉంటుంది కావున ఈ కార్యక్రమంలో మహారాష్ట్ర నుండి కర్ణాటక నుండి రాజస్థాన్ నుండి మత పెద్దలు వచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అలాగే బంజారా బిడ్డలంటే ఒక ఇంటి ముందు వెళ్లి హెూలీ అడుక్కోవడం కాదు మనమే పది మందికి అన్నం పెట్టే వాళ్ళము కావున మన సంప్రదాయాలను మట్టిలో కలపకుండా గోర్ తమ్ముళ్లు గోర్ అన్నలు గోర్ అమ్మలు అందరూ కలిసి మన బంజారా సాంప్రదాయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని గోర్ సిక్ వాడి మత పెద్దలు కేతావత్ పరశురాం నాయక్ మూడు రవీందర్ నాయక్ పాండు నాయక్ హటియ నాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో గుగులో రాంజీ నాయక్ బోడ హరిలాల్ నాయక్ భాను కిరణ్ నాయక్ సూర్యప్రకాష్ భాను బాబురావు లక్ష్మణ్ మనోహర్ చౌహన్ ధర్మానియాడి టీం మహిళలు ఆడపడుచులు పిల్లలు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు

# తెలంగాణలో మెజార్టీ ఎంపీ సీట్లే లక్ష్యం.. సరికొత్త వ్యూహంతో జనంలో బీజేపీ

అబ్ కీ బార్.. చార్ సౌ పార్.. అంటూ దేశవ్యాప్తంగా నినదిస్తున్న భారతీయ జనతా పార్టీ.. తెలంగాణలో డబుల్ డిజిట్ టార్గెట్‌తో లోక్‌సభ ఎన్నికలకు సిద్ధమైంది. ఎంపీ అభ్యర్థులతో ఎన్నికల ప్రచార వ్యూహాలపై కమలనాథులు హైదరాబాద్‌లో కీలక సమావేశం నిర్వహించారు. ఒక్కొక్కరితో విడివిడిగా రివ్యూ చేసి ఆయా స్థానాల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు.అబ్ కీ బార్.. చార్ సౌ పార్.. అంటూ దేశవ్యాప్తంగా నినదిస్తున్న భారతీయ జనతా పార్టీ.. తెలంగాణలో డబుల్ డిజిట్ టార్గెట్‌తో లోక్‌సభ ఎన్నికలకు సిద్ధమైంది. ఎంపీ అభ్యర్థులతో ఎన్నికల ప్రచార వ్యూహాలపై కమలనాథులు హైదరాబాద్‌లో కీలక సమావేశం నిర్వహించారు. ఒక్కొక్కరితో విడివిడిగా రివ్యూ చేసి ఆయా స్థానాల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు.తెలంగాణలో మెజార్టీ ఎంపీ సీట్లు కైవసం చేసుకునే లక్ష్యంతో లోక్‌సభ ఎన్నికల సమరంలోకి దూకింది బీజేపీ. డబుల్ డిజిట్ టార్గెట్‌గా ఇప్పటికే అభ్యర్థులు ప్రచారంలో మునిగిపోయారు. ఇదే తరుణంలో ఎన్నికల వ్యూహాలకు మరింత పదునుపెట్టేలా హైదరాబాద్‌లో నిర్వహించిన సమావేశంలో ఎంపీ అభ్యర్థులతో పార్టీ జాతీయ నేతలు సునీల్ భన్సల్, తరుణ్ చుగ్‌తో పాటు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, లక్ష్మణ్ ముఖాముఖి చర్చించారు. ఖరారైన 15 మంది ఎంపీ అభ్యర్థులతో విడివిడిగా చర్చలు జరిపారు.లోక్‌సభ నియోజకవర్గాల్లో ఎలాంటి పరిస్థితులు, బూత్ లెవల్ కో ఆర్డినేషన్, కొత్త, పాత నేతల మధ్య సమన్వయం పెంపొందించడంపై ఫోకస్ చేశారు. ప్రస్తుతం ఉన్న పరిణామాలను అనుకూలంగా మలుచుకోవడంతో పాటు గెలుపు కోసం ఎలాంటి కార్యాచరణతో వెళుతున్నారనే విషయాలను అభ్యర్థుల నుంచి రాబట్టారు. తెలంగాణలో కాంగ్రెస్‌ను నమ్మి మోసపోయామన్న భావన ప్రజల్లో ఉందని, కాంగ్రెస్ వైఫల్యాలే ప్రచార అస్త్రాలు అవుతున్నాయని ఎంపీ అభ్యర్థులు నేతలకు వివరించారు.అలాగే సభలు, సమావేశాల కంటే ప్రతి ఇంటికీ వెళ్లి ప్రధాని మోదీ పథకాలతో పొందుతున్న ప్రయోజనాలను వివరించాలని,



ప్రతి ఓటర్‌ను బీజేపీ కార్యకర్తలు కలవాలని జాతీయ నేతలు ఎంపీ అభ్యర్థులకు సూచించారు. బీజేపీ పదాధికారుల సమావేశంలో కిషన్ రెడ్డి దిశానిర్దేశం చేశారు. బీఆర్ఎస్ పని అయిపోయిందని, కాంగ్రెస్ పార్టీ మాటల గారడి చేస్తోందని కిషన్ రెడ్డి ఎద్దేవా చేశారు.పదాదికారుల సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ నెల 29లోపు పార్లమెంట్ ఎన్నికల మేనేజ్‌మెంట్ కమిటీ సమావేశం, ఈ నెల 30 నుంచి ఏప్రిల్ ఒకటి వరకూ అన్ని అసెంబ్లీ సెగ్మెంట్ల ఎన్నికల మేనేజ్‌మెంట్ కమిటీల సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించారు. ఏప్రిల్ 6న రాష్ట్రవ్యాప్తంగా బూత్ లెవల్ బ్రేక్ ఫాస్ట్ బైటక్‌ల పేరుతో సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించారు. ఒక్కో బూత్ లో కనీసం 370 కొత్త ఓట్లు వేయించాలని.. దేశంలో సింగిల్ గా 370 ఎంపీ స్థానాలు సాధించాలనే పక్కా వ్యూహంతో వెళుతోంది బీజేపీ.

# వాటర్ బోర్డు కీలక నిర్ణయం.. సిటీలో రాత్రి వేళల్లో కూడా ట్యాంకర్ల సరఫరా

ఉదయం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు రెండు షిఫ్టుల్లో నీటిని అందజేస్తామని అధికారులు వెల్లడించారు. 580కి పైగా నీటి ట్యాంకర్లను సేవలందిస్తున్నట్లు వివరించారు. పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని మసీదులకు నీటి కష్టాలు లేకుండా ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందని జలమండలి ఎండీ దానకిషోర్ తెలిపారు.ప్రజంట్ సమ్మర్ సీజన్ నడుస్తోంది. దీంతో నగరంలోని పలు ప్రాంతాల్లో నీటి కొరత నడుస్తోంది. చాలా అపార్ట్‌మెంట్స్, వాణిజ్య సముదాయాల్లో.. నీటి ట్యాంకర్లపై ఆధారపడుతున్నారు జనాలు. బెంగళూరు లాంటి పరిస్థితి లేకపోయినా.. నీటిని అయితే పొదుపుగా వాడుకుంటే చాలా మంచిది. కొరత ఉన్నవారు.. వాటర్ బోర్డు ట్యాంకర్‌ను డబ్బు కట్టి తెచ్చుకోవచ్చు. నగరంలో పెరుగుతున్న నీటి డిమాండ్‌ను తట్టుకోవడానికి హైదరాబాద్ మహానగర నీటి సరఫరా, మురుగునీటి పారుదల బోర్డు (%ఎవీఔూదీ%) రాత్రిపూట నీటి ట్యాంకర్లు అందుబాటులో ఉంటాయని తెలిపింది. ట్యాంకర్ల సరఫరాను పర్యవేక్షించడానికి ప్రత్యేక రాత్రి షిఫ్ట్ అధికారులను నియమించారు. "అదనపు షిఫ్టులతో, పగటిపూట దేశీయ అవసరాలకు, రాత్రి వాణిజ్య అవసరాలకు ట్యాంకర్లను సరఫరా చేసేందుకు ప్రణాళికలు రూపొందించాం" అని అధికారులు తెలిపారు. ఉదయం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు రెండు షిఫ్టుల్లో నీటిని అందజేస్తామని వెల్లడించారు. 580కి పైగా నీటి ట్యాంకర్లను సేవలందిస్తున్నట్లు వివరించారు. పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని మసీదులకు నీటి కష్టాలు లేకుండా ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందని జలమండలి ఎండీ దానకిషోర్ తెలిపారు.బెంగళూరులో తీవ్రస్థాయికి చేరిన నీటి కష్టాలుఇండియన్ సిలికాన్ వ్యాలీగా పేరుగాంచిన బెంగళూరు సిటీ%శాా% వాటర్ క్రైసిస్‌తో విలవిల్లాడుతోంది. తాగడానికి కూడా నీళ్లు దొరక్క



అల్లాడిపోతున్నారు జనం. దాదాపు రెండు వారాలుగా తీవ్ర గడ్డుపరిస్థితుల్ని ఎదుర్కొంటోంది లేక్స్ సిటీ.బెంగళూరు ప్రజల బాధలు వర్ణనాతీతంగా మారాయ్. వారంరోజులకోసారి కూడా స్నానం చేయలేని దుస్థితి. తాగునీటి కోసం కూడా ఆర్వో కేంద్రాల దగ్గర పడిగాపులు పడాల్సిన పరిస్థితి. ఒక్క మాటలో చెప్పాలంటే నరకం చూస్తున్నారు బెంగళూరు ప్రజలు. వాటర్ క్రైసిస్‌తో హోలీ వేడుకలపై ఆంక్షలు విధించింది బెంగళూరు వాటర్ బోర్డ్. పూల్ పార్టీలు, రెయిన్ డ్యాన్స్‌లు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది. అయితే, ఈ నిర్ణయంపై హిందూ సంఘాలు ఫైర్ అవుతున్నాయ్. హిందూ పండగపై ఈ ఆంక్షలేంటని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కార్నర్ చేస్తున్నారు హిందూ నేతలు.


# రైల్వే ప్రయాణికులకు గుడ్‌న్యూస్.. ఇకపై దిగే స్టేషన్ గురించి ప్రత్యేక అలెర్ట్

భారతీయ రైల్వేలు ప్రయాణీకుల సౌకర్యాన్ని పెంపొందించడానికి వివిధ సేవలను అందిస్తున్నాయి. పెరిగిన టెక్నాలజీ నేపథ్యంలో ప్రస్తుతం అంతా మొబైల్ ఫోన్స్ వాడుతున్నారు. ఈ నేపథ్యంలో భారతీయ రైల్వేలు కూడా మొబైల్స్ ఫోన్స్ నుంచే టిక్కెట్లు బుక్ చేసుకునే సౌకర్యాన్ని అందిస్తుంది. అలాగే ఫోన్స్ ద్వారానే ఆహారాన్ని ఆర్డర్ చేసుకునే వెసులబాటును కల్పించింది. ఇప్పుడు తాజా ఓ అప్‌డేట్ అందరినీ ఆకర్షిస్తుంది.భారతదేశంలో రైల్వేలు అనేవి అత్యంత చౌకైన ప్రయాణాన్ని అందించే సాదనంగా ప్రజలు భావిస్తారు. రోజూ కోట్లాది మంది ప్రజలు రైల్వేల్లో ప్రయాణిస్తూ ఉంటారు. ఈ నేపథ్యంలో భారతీయ రైల్వేలు ప్రయాణీకుల సౌకర్యాన్ని పెంపొందించడానికి వివిధ సేవలను అందిస్తున్నాయి. పెరిగిన టెక్నాలజీ నేపథ్యంలో ప్రస్తుతం అంతా మొబైల్ ఫోన్స్ వాడుతున్నారు. ఈ నేపథ్యంలో భారతీయ రైల్వేలు కూడా మొబైల్స్ ఫోన్స్ నుంచే టిక్కెట్లు బుక్ చేసుకునే సౌకర్యాన్ని అందిస్తుంది. అలాగే ఫోన్స్ ద్వారానే ఆహారాన్ని ఆర్డర్ చేసుకునే వెసులబాటును కల్పించింది. ఇప్పుడు తాజా ఓ అప్‌డేట్ అందరినీ ఆకర్షిస్తుంది. సాధారణంగా రాత్రి సమయాల్లో ప్రయాణించేటప్పుడు నిద్రమత్తులో మనం దిగాల్సిన స్టేషన్‌ను దాటేస్తూ ఉంటాం. ఇది వినడానికి వింతగా ఉన్న అనుభవించే వారికి సమస్య ఎంత పెద్దదో? తెలుస్తుంది. ఇలాంటి సమస్య నుంచి ప్రయాణికులకు సాయం చేసేందుకు వారికి అలెర్ట్‌లను అందించే సరికొత్త ఫీచర్‌ను భారతీయ రైల్వేలు అందుబాటులోకి తీసుకొచ్చాయి. ఈ సరికొత్త అప్‌డేట్ గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం.సరికొత్త అలెర్ట్ ఫీచర్ ముఖ్యంగా దూర ప్రయాణాలు చేసే ప్రయాణికులకు ప్రయోజనకరంగా ఉంటుంది. రాత్రి 11 నుంచి ఉదయం 7 గంటల మధ్య అందుబాటులో ఉంటుంది. ఇది ఒంటరిగా ప్రయాణించేవారికి లేదా రైలు ప్రయాణాల్లో నిద్రించడానికి ఇబ్బంది పడేవారికి, తమ స్టాప్ మిస్ అవుతుందనే భయం ఉన్నవారికి ప్రత్యేకంగా ఉపయోగకరంగా ఉంటుంది. ఈ సేవను ఎంచుకునే ప్రయాణీకులు స్టేషన్‌కు చేరుకోవడానికి 20 నిమిషాల ముందు వారి నిర్దేశిత మొబైల్ నంబర్‌కు వేక్-అప్ కాల్ లేదా ఎస్ఎంఎస్‌ను అందుకోవచ్చు. ముఖ్యంగా ఈ సేవకు ఇంటర్నెట్ యాక్సెస్ అవసరం లేదు




కానీ కాల్‌లు, ఎస్ఎంఎస్‌లకు మాత్రం ఛార్జీలు ఉంటాయి.ఐవీఆర్ఎస్ సేవలు ఇలాగమ్యస్థాన హెచ్చరికను సెట్ చేయడానికి మీ మొబైల్ నుండి 139కి డయల్ చేసి, నచ్చిన భాషను ఎంచుకోవాలి. ప్రాంప్ట్ చేసినప్పుడు ఐవీఆర్ మెయిన్ మెనూలో 7ని ఎంచుకోవాలి.అనంతరం గమ్యస్థాన హెచ్చరికను సెట్ చేయడానికి 2 నొక్కాలి.మీ టిక్కెట్‌పై పేర్కొన్న పీఎన్ఆర్ నెంబర్‌ను నమోదు చేసి, నిర్ధారించడానికి 1 నొక్కాలి.దీంతో గమ్యస్థాన హెచ్చరిక సెట్ అవుతుంది. ఇప్పుడు మీరు మీ మొబైల్‌లో నిర్ధారణ ఎస్ఎంఎస్ అందుకుంటారు.ఎస్ఎంఎస్ ద్వారామీ ఫోన్‌లో ఎస్ఎంఎస్ యాప్‌ని తెరిచి, '%ూశ్రీవతీ%' అని టైప్ చేసి 139కి పంపాలి. అంతే మీ గమ్యస్థాన హెచ్చరిక ప్రయాణానికి సెట్ చేయబడుతుంది.అయితే మీరు గమ్యస్థాన హెచ్చరికను స్వీకరించాలనుకుంటున్న అదే నంబర్‌ను ఉపయోగించి కాల్/ఎస్ఎంఎస్ చేయాలని నిర్ధారించుకోవాలి. అలాగే 139కి కాల్ చేయడం/ఎస్ఎంఎస్ పంపడం ఛార్జ్ చేస్తారని వినియోదారులు గమనించాలి.

## పుస్తెలతాడు, చెవి దుద్దుల కోసం అమానుషం.. గొంతు కోసి వివాహిత దారుణ హత్య



చిల్లర దొంగతనాలు చేసుకునే గ్యాంగ్ ఒంటరి మహిళలే లక్ష్యంగా చెలరేగిపోయింది. భర్త, అత్తమామలు ఇంట్లో లేని సమయంలో పట్టపగటు మిట్టమధ్యాహ్నం వివాహితపై దాడి చేసి దారుణంగా హత్య చేశారు. మెళ్లో పుస్తెలతాడు, చెవి దుద్దులు కాజేసి పరారయ్యారు. ఈ దారుణ ఘటన తెలంగాణలోని నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ పట్టణంలో శనివారం (మార్చి 23) చోటు చేసుకుంది. వివాహిత దారుణ హత్య స్థానికంగా..ఆర్మూర్, మార్చి 24: చిల్లర దొంగతనాలు చేసుకునే గ్యాంగ్ ఒంటరి మహిళలే లక్ష్యంగా చెలరేగిపోయింది. భర్త, అత్తమామలు ఇంట్లో లేని సమయంలో పట్టపగటు మిట్టమధ్యాహ్నం వివాహితపై దాడి చేసి దారుణంగా హత్య చేశారు. మెళ్లో పుస్తెలతాడు, చెవి దుద్దులు కాజేసి పరారయ్యారు. ఈ దారుణ ఘటన తెలంగాణలోని నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ పట్టణంలో శనివారం (మార్చి 23) చోటు చేసుకుంది. వివాహిత దారుణ హత్య స్థానికంగా కలకలం రేపింది. వివరాల్లోకెళ్తే..తెలంగాణలోని నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ పట్టణంలోని సంతోష్‌నగర్ కాలనీకి చెందిన రాకేశ్‌తో వేల్పూర్ మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన లాస్య (22)కు రెండు ఏళ్ల క్రితం పెద్దలు నిశ్చయించిన వివాహం జరిగింది. వీరికి శ్రీలక్షణ అనే ఏడు నెలల పాప సంతానం. స్థానికంగా పనులు లేకపోవడంతో భర్త రాకేష్ మూడు నెలల క్రితం ఉపాధి కోసం దుబాయికి వెళ్లాడు. అప్పటి నుంచి ఇంట్లో అత్తమామలతో కూతురుతో కలిసి లాస్య జీవిస్తోంది. ఈ క్రమంలో అత్త చిన్నుబాయి జగిత్యాల జిల్లా కోరుట్లలో ఉన్న కూతురి వద్దకు శనివారం ఉదయం వెళ్లింది. కూతురిని తీసుకుని బీడీలు చుట్టేందుకు పక్కింటికి వెళ్లిన లాస్య మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో ఇంటికి తిరిగి వచ్చింది. అయితే అదే రోజు మధ్యాహ్నం 3 గంటల సమయంలో లాస్య కూతురు చాలా సేపటి నుంచి ఏకధాటిగా ఏడుస్తూ ఉండటం పక్కింట్లో ఉంటున్న చిట్టి అనే మహిళ గమనించింది.

## బీఆర్ఎస్ మళ్లీ టీఆర్ఎస్‌గా మారబోతుందా..! పార్టీ నుంచి కీలక సంకేతాలు





బీఆర్ఎస్ మళ్లీ టీఆర్ఎస్‌గా మారబోతుందా..! పార్టీ నేతల నుంచి సిగ్నల్స్ అలానే ఉన్నాయి. టీవీ9... 5ఎడిటర్స్ కార్యక్రమంలో వినోద్‌కుమార్ కీలక వ్యాఖ్యలు చేశారు. 80శాతం నేతలు, కేడర్... టీఆర్ఎస్సే పేరే ఉండాలని కోరుతున్నట్లు చెప్పారు. టీఆర్ఎస్‌గా మార్చడంపై పార్లమెంట్ ఎన్నికల తర్వాత సమీక్ష జరపనున్నట్లు తెలిపారు.బీఆర్ఎస్ పేరును మళ్లీ టీఆర్ఎస్‌గా మార్చే ఆలోచనలో పార్టీ హైకమాండ్ ఉందా? అంటే అవుననే సంకేతాలు వినిపిస్తున్నాయి. కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా బరిలో నిలిచిన బోయినపల్లి వినోద్‌కుమార్ మాటలు ఇలాంటి సంకేతాలనే అందిస్తున్నాయి. టీవీ9 నిర్వహించిన 5 ఎడిటర్స్ కార్యక్రమంలో పార్టీ పేరు మార్పుపై ఆయన కీలక విషయాలను వెల్లడించారు. పార్లమెంటరీ నియోజకవర్గాల వారీగా ఇటీవల వరుసగా జరుపుతున్న రివ్యూ మీటింగ్‌లో 80 శాతం కార్యకర్తలు ఇదే అభిప్రాయం వ్యక్తం చేసినట్టుగా చెప్పారు. మళ్లీ టీఆర్ఎస్‌గా మార్చాలనుకుంటే న్యాయ సలహాలు తీసుకోవాల్సి ఉందన్నారు. తెలంగాణ ప్రజలు కూడా టీఆర్ఎస్ పేరునే కోరుకుంటున్నారని వ్యాఖ్యానించారు. అయితే బీఆర్ఎస్‌ను టీఆర్ఎస్‌గా మార్చడంపై, లోక్‌సభ ఎన్నికల తర్వాత పార్టీ అధిష్టానం తుది నిర్ణయం తీసుకుంటుందన్నారు బి. వినోద్‌కుమార్.తెలంగాణ రాష్ట్ర సమితి పేరును భారత రాష్ట్ర సమితిగా మార్చాక వ్యతిరేక పవనాలు వీస్తున్నాయి. పేరును మార్చినప్పటికీ.. దేశంలో పూర్తి స్థాయిలో పాగా వేయకలేపోయింది. ఇక మొన్నటి ఎన్నికల్లో అనూహ్య రీతిలో పరాజయం పాలయ్యింది. పార్టీ అధినేత కేసీఆర్ ప్రమాదవశాత్తూ జారీ కింద పడ్డారు. నిన్నటికి నిన్న కవిత అరెస్ట్ అయింది. ఈ పరిణామాలతో పేరు మార్చినప్పటి నుంచి పార్టీకి, నేతలకు ఎదురు దెబ్బలు తగులుతున్నాయని.. కొందరి వ్యాఖ్యానిస్తున్నారు. ఈ క్రమంలోనే పార్టీ కూడా మళ్లీ పేరు మార్పు దిశగా ఆలోచన చేస్తున్నట్లు ఆ పార్టీ వర్గాల ద్వారా తెలుస్తోంది.

# తెలంగాణ ప్రజలకు గుడ్ న్యూస్.. సెలవు ప్రకటించిన ప్రభుత్వం



రేపు హోలీ పండుగ రాబోతోంది. పిల్లల నుంచి పెద్దల వరకు పండుగను జరుపుకునేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే పండుగను ఎలా సెలబ్రేట్ చేసుకోవాలో ప్లాన్స్ వేసుకున్నారు. తెలుగు రాష్ట్రాల ప్రజలు కూడా హోలీకి సిద్ధమవుతున్న ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది.రేపు హోలీ పండుగ రాబోతోంది. పిల్లల నుంచి పెద్దల వరకు పండుగను జరుపుకునేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే పండుగను ఎలా సెలబ్రేట్ చేసుకోవాలో ప్లాన్స్ వేసుకున్నారు. తెలుగు రాష్ట్రాల ప్రజలు కూడా హోలీకి సిద్ధమవుతున్న ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. పండుగ హోలీ కోసం హైదరాబాద్, తెలంగాణలోని ఇతర జిల్లాల్లోని పాఠశాలలకు రేపు సెలవు ప్రకటించింది. మార్చి 25వ తేదీ సోమవారం తెలంగాణ ప్రభుత్వం కూడా పండుగకు సెలవు ప్రకటించింది.గుడ్ ఫ్రైడే రోజున హైదరాబాద్ లోని పాఠశాలలకు కూడా సెలవు ఉంటుంది. ఇక ఏసుక్రీస్తును శిలువ వేసినందుకు గుర్తుగా క్రైస్తవులకు గుడ్ ఫ్రైడే రోజున పాఠశాలలకు సెలవు ప్రకటిస్తారు. ఇక ఈ ఏడాది మార్చి 29న సాధారణ సెలవు దినంగా ప్రకటించారు. దీంతో పాటు హైదరాబాద్ లోని కొన్ని పాఠశాలలకు మార్చి 31న ఐచ్ఛిక సెలవు ప్రకటించే అవకాశం ఉంది. తెలంగాణతో సహా భారతదేశం అంతటా హోలీ పండుగను చాలా ఉత్సాహంగా జరుపుకుంటారు. పండుగను పురస్కరించుకుని మార్చి 25న సెలవు ఉంటుందని ప్రకటించింది తెలంగాణ ప్రభుత్వం.హోలిను పురస్కరించుకొని పలు చోట్లా కామ దహనం కార్యక్రమం జరుగుతోంది. హోలిక అనే రాక్షసుడిని దహనం చేసినందుకు సంబరాలు చేసుకోవడానికి మంటలు వెలిగిస్తారు. చీకటిపై వెలుగు, చెడుపై మంచి, దుఃఖంపై ఆనందం సాధించిన విజయాన్ని గుర్తు చేస్తుంది. హోలీకి ముందు రోజు రాత్రి నార్త్ ఇండియాతో పాటు పలు ప్రాంతాల ప్రజలు ఈ సంప్రదాయానికి అనుగుణంగా కామ దహనం చేస్తారు. ఇది వసంతాన్ని జరుపుకునే రంగుల పండుగ హోలీకి ముందు ఉంటుంది.

## లోక సభ ఎన్నికల్లో సీపీఐ పొత్తు ఎవరితో.. సీట్ల విషయంలో క్లారిటీ వచ్చేనా




పార్లమెంట్ ఎన్నికల్లో సీపీఐ పరిస్థితి ఏంటీ. పొత్తు విషయంలో ఇంకా క్లారిటీ రావడం లేదు. అయితే.. కరీంనగర్ ఎంపి టికెట్?ను డిమాండ్ చేయకున్నా.. పొత్తుల విషయంలో ఇంకా స్పష్టత కరువైంది. అసెంబ్లీ ఎన్నికల్లో హుస్నాబాద్ టికెట్ కోసం తీవ్రంగా ప్రయత్నం చేసింది సిపిఐ. కానీ చివరి నిమిషంలో కాంగ్రెస్ బరిలోకి దిగింది.పార్లమెంట్ ఎన్నికల్లో సీపీఐ పరిస్థితి ఏంటీ. పొత్తు విషయంలో ఇంకా క్లారిటీ రావడం లేదు. అయితే.. కరీంనగర్ ఎంపి టికెట్?ను డిమాండ్ చేయకున్నా.. పొత్తుల విషయంలో ఇంకా స్పష్టత కరువైంది. అసెంబ్లీ ఎన్నికల్లో హుస్నాబాద్ టికెట్ కోసం తీవ్రంగా ప్రయత్నం చేసింది సిపిఐ. కానీ చివరి నిమిషంలో కాంగ్రెస్ బరిలోకి దిగింది. అయితే పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో మూడు అసెంబ్లీ సెగ్మెంట్?లో బలంగా ఉన్నామని.. అవసరమైతే ఇండిపెండెంట్?గా బరిలోకి దిగేందుకు రెడీగా ఉన్నామని సిపిఐ నేతలు చెబుతున్నారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో మూడు సెగ్మెంట్?లో సీపీఐ బలంగా ఉందని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. గతంలో హుస్నాబాద్, సిరిసిల్లలో సిపిఐ విజయం సాధించింది. అయితే.. అసెంబ్లీ ఎన్నికల్లో హుస్నాబాద్ నుంచి పోటీ చేయాలని నేతలు పట్టుబట్టారు. సిపిఐ రాష్ట్ర మాజీ కార్యదర్శి చాడ వెంకటరెడ్డి ఇక్కడి నుంచి బరిలోకి దిగాలని చివరి నిమిషం వరకు ప్రయత్నం చేశారు. కానీ.. కాంగ్రెస్ నుంచి పొన్నం ప్రభాకర్ బరిలోకి దిగారు. ఇక్కడ పొన్నంకు సిపిఐ సహకరించింది. అయితే ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికల విషయంలో పొత్తుల అంశం ఓ కొలిక్కి రావడం లేదు.ఇప్పటికే.. సిపిఐ వరంగల్ టికెట్ ఇవ్వాలని డిమాండ్ చేస్తుంది. ఒక్క వేళ వరంగల్ ఇవ్వకపోతే కరీంనగర్ పార్లమెంట్ స్థానం ఇవ్వాలని కాంగ్రెస్?ను కోరుతోంది. ఇక్కడ హుస్నాబాద్, సిరిసిల్ల, మానకొండూరులో.. బలంగా ఉన్నామని అంతేకాకుండా.. మిగతా నియోజకవర్గాల్లో తమకు మంచి బలం ఉందన్న విషయాన్ని చెబుతున్నారు. ప్రతిసారి ఎన్నికల్లో పోటీ చేయకపోవడంతో తమ పార్టీ బలహీనంగా మారుతుందనే భావన పార్టీ శ్రేణుల్లో ఉంది. ఇప్పుడు జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో తాడో పేడో తేల్చుకోవడనికి కమ్యునిస్టులు సిద్ధమవుతున్నారు.

## ఆ పథకంలో పెట్టుబడితో బోలెడంత పన్ను ఆదా.. ఉద్యోగులకు మాత్రమే కలిగే లాభాలివే




ఉద్యోగులు పదవీ విరమణ కోసం తగినంత డబ్బును ఆదా చేసుకోవాలి. ఎంప్లాయీ ప్రావిడెంట్ ఫండ్ (ఈపీఎఫ్) నుంచి ప్రయోజనం పొందవచ్చు. ఈపీఎఫ్ అనేది పదవీ విరమణ సొమ్మును నిర్మించడంలో ప్రజలకు సహాయపడటానికి రూపొందించబడిన పొదుపు పథకం. ఇది 1952లో ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్స్ చట్టం కింద స్థాపించారు. ఈపీఎఫ్ పథకంలో ఉద్యోగులు ప్రతి నెలా వారి ప్రాథమిక ఆదాయంలో 12 శాతం విరాళంగా అందించాలి.మార్చి నెల వచ్చిందంటే ఆర్థిక సంవత్సరం ముగింపు సందర్భంగా అంతా పన్ను చెల్లింపుల్లో ఆదా చేయడానికి ఉండే పథకాల గురించి అన్వేషిస్తూ ఉంటారు. ముఖ్యంగా మీరు జీతం పొందే ఉద్యోగి అయితే జీవనశైలిని కొనసాగిస్తూ మీ రోజువారీ ఖర్చులను మీరు నిర్వహిస్తూ ఉంటారు. ఉద్యోగులు పదవీ విరమణ కోసం తగినంత డబ్బును ఆదా చేసుకోవాలి. ఎంప్లాయీ ప్రావిడెంట్ ఫండ్ (ఈపీఎఫ్) నుంచి ప్రయోజనం పొందవచ్చు. ఈపీఎఫ్ అనేది పదవీ విరమణ సొమ్మును నిర్మించడంలో ప్రజలకు సహాయపడటానికి రూపొందించబడిన పొదుపు పథకం